
andhrajyothy.com
ఆంధ్రజ్యోతి

కామారెడ్డి
జిల్లా వార్తలు
5
బుధవారం 1 అక్టోబరు 2025

రేపు మాంసం విక్రయాలు బంద్

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్ పరిధిలో గురువారం గాంధీ జయంతి సందర్భంగా మాంసం విక్రయాలు నిషేధించబడ్డాయని మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైన ఈ ఉత్తర్వులను ఉల్లంఘించి విక్రయాలు జరిపితే తీవ్రమైన నేరంగా పరిగణించబడి వారిపై కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు.

నిజాంసాగర్‌లోకి 99 వేల 589 క్యూసెక్కుల వరద


నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న వరద

- 15 వరద గేట్లు కొనసాగింపు
- 69 వేల 748 క్యూసెక్కుల వరద నీరు మంజీరాలోకి

నిజాంసాగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వచ్చే వరద నీరు తగ్గుముఖం పట్టడం లేదు. దీంతో నీటి పారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు వరద గేట్ల ఎత్తివేతను మంగళవారం నాటికి కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రాజెక్టు నుంచి 69 వేల 748 క్యూసెక్కుల వరదకి మంజీరా నదిలోనికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోనికి ఎగువ మంజీరా నుంచి 99.589 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నప్పటికీ దిగువ మంజీరాకు 69.748 క్యూసెక్కుల నీటిని వదిలేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో 17.802 నీటి సామర్థ్యానికి గాను 12.293 టీఎంసీలు సామర్థ్యాన్ని నిల్వ చేస్తున్నారు.



ఇక సంగ్రామమే!

రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ షెడ్యూల్‌కు అనుగుణంగా జిల్లాలో ఏయే మండలాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు స్థానాలకు ఏయే విడతల్లో ఎన్నికలు నిర్వహించాలనే దానిపై జిల్లా అధికారులు ఖరారు చేశారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను మంగళవారం విడుదల చేశారు. జిల్లాలో పరిషత్, పంచాయతీ ఎన్నికలను నాలుగు విడతల్లో నిర్వహించనున్నారు. తొలుత రెండు విడతల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనుండగా తర్వాత రెండు విడతల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరుపనున్నారు. జిల్లా వ్యాప్తంగా 25 జడ్పీటీసీ స్థానాలు, 233 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. అదే విధంగా 532 సర్పంచ్, 4,656 వార్డు స్థానాలు ఉన్నాయి.

- జిల్లాలో నాలుగు విడతల్లో పల్లెపోరు
- పరిషత్ మొదటి విడతలో 14 జడ్పీటీసీలు, 136 ఎంపీటీసీలు
- రెండవ విడతలో 11 జడ్పీటీసీలు, 97 ఎంపీటీసీలు
- మూడవ విడతలో 266 సర్పంచ్, 2,340 వార్డులు
- నాలుగో విడతలో 266 సర్పంచ్, 2,316 వార్డు స్థానాలకు ఎన్నికలు
- షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారులు

కామారెడ్డి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మండల పరిషత్ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించనున్నారు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ రెవెన్యూ డివిజన్లు ఉండగా వీటి పరిధిలో 25 మండలాలు ఉన్నాయి. మొదటి విడతలో కామారెడ్డి, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని కామారెడ్డి, భిక్కనూరు, దోమకొండ, మాచారెడ్డి, పాల్వంచ, బీబీపేట్, రామారెడ్డి, రాజంపేట, సదాశివనగర్, గాంధారి, తాడ్వాయి, లింగంపేట్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాల్లోని 14 జడ్పీటీసీ, 136 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబరు 9న నోటిఫికేషన్ జారీ చేస్తారు. అదే రోజు నామినేషన్లను స్వీకరిస్తారు. అదే విధం గా రెండవ విడతలో బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్, బిచ్కుంద, మద్నూర్, జుక్కల్, పెద్దకొడప్‌గల్, పిట్లం, డోంగ్లీ, మహ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలాల్లోనూ జడ్పీటీసీ, 97 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబరు 13న నోటిఫికేషన్ జారీ చేసి అదే రోజు నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు.

పంచాయతీ ఎన్నికలు రెండు విడతల్లోనే..

ఎన్నికల కమిషన్ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహిస్తున్నామని ప్రకటించినప్పటికీ జిల్లాలో మాత్రం ఈ ఎన్నికలను రెండు విడతల్లోనే జిల్లా యంత్రాంగం నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్‌ను అధికార యంత్రాంగం ప్రకటించింది. మొదటి విడతలో కామారెడ్డి, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాలైన కామారెడ్డి, భిక్కనూరు, దోమకొండ, బీబీపేట్, మాచారెడ్డి, పాల్వంచ, రామారెడ్డి, రాజంపేట, సదాశివనగర్, తాడ్వాయి, లింగంపేట్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాల్లోని 266 సర్పంచ్, 2,340 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబరు 17న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. రెండవ విడతలో బాన్సువాడ డివిజన్ పరిధిలోని 12 మండలాలైన బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్, బిచ్కుంద, మద్నూర్, డోంగ్లీ, జుక్కల్, పెద్దకొడప్‌గల్, పిట్లం, నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల్లోని 266 సర్పంచ్, 2,316 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. అక్టోబరు 21న నోటిఫికేషన్ జారీ చేస్తారు.

ఎన్నికలకు సిబ్బంది నియామాకం

జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది, అధికారులను నియమించనున్నారు. పోలింగ్ నిర్వహణకై ఎన్నికల అధికారులు, (మిగతా 8వ పేజీలో)

సర్పంచ్, వార్డు, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఇలా..

స్థానాలు	100 శాతం	ఎస్టీ జీపీలు	ఎస్టీ	ఎస్సీ	బీసీ	అన్ రిజర్వు
సర్పంచ్	532	65	26	79	201	161
వార్డు	4656	498	224	732	2044	1438
జడ్పీటీసీ	25	0	02	04	11	08
ఎంపీటీసీలు	233	0	20	40	98	75

స్థానిక సంస్థల ఎన్నికలను

పకడ్బందీగా నిర్వహిస్తాం



- ఎన్నికల కోడ్ అమలుల్లోకి వచ్చింది
- నాలుగు విడతల్లో ఎన్నికలు జరుగుతాయి
- మొదటి, రెండు విడతల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు
- మూడు, నాలుగు విడతల్లో సర్పంచ్, వార్డు ఎన్నికలు
- విలేకరుల సమావేశంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఆశీషసాంగ్వాన్ తెలిపారు. ఇప్పటికే ఎన్నికలు ఎన్ని విడతల్లో నిర్వహించాలనే దానిపై ఎన్నికల కమిషన్‌కు నివేదించడంతో పాటు షెడ్యూల్‌ను విడుదల చేశామన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు స్థానాలకు నాలుగు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నామన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనల ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్నారు. మొదటి రెండు విడతల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతాయని, మొదటి విడతలో కామారెడ్డి, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 14 జడ్పీటీసీ, 136 ఎంపీటీసీ స్థానాలకు, రెండవ విడతలో 11 జడ్పీటీసీ, 97 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మూడవ విడతలో 13 మండలాల్లోని 266 సర్పంచ్, 2,340 వార్డు స్థానాలకు నాలుగో విడతలో 12 మండలాల్లోనూ 266 సర్పంచ్‌లు, 2,316 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు, పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. కోడ్‌ను పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించామన్నారు. ఏవైన సభలు, సమావేశాలు నిర్వహిస్తే ముందస్తుగా అనుమతులు తీసుకోవాలన్నారు. సర్పంచ్‌లకు పోటీ చేసే వారు తహసీల్దార్ల వద్ద, జడ్పీటీసీ, ఎంపీటీసీలు ఆర్డీవోల వద్ద అనుమతులు తీసుకోవచ్చన్నారు. ఎన్నికల ఖర్చును మానిటరింగ్ చేసేందుకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. సర్పంచ్, వార్డు, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనల ప్రకారం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం ఎస్పీ రాజేష్‌చంద్ర మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా పోలీసుశాఖ బందోబస్తు ఏర్పాటు చేస్తుందన్నారు. ఎన్నికల కోడ్‌ను ఎవరైన ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కోడ్ అమలులోకి వచ్చిన నుంచి మొదలుకొని ఎన్నికల ఫలితాల వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తూ ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చూస్తామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్‌నాయక్, అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, జిల్లా పంచాయతీ ఆఫీసర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి ఆలయంలో వైభవంగా సింధూర పూజలు

రామారెడ్డి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాలభైరవ స్వామి ఆలయంలో అంగరంగంగా సింధూర, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం స్వామి వారికి ప్రియమైన రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.ఆలయ గర్భగుడిలో ఆలయ పురోహితులు మంత్రోచ్ఛారణలతో సంతతధారాభిషేకం, క్షీరాభిషేకం, సింధూర, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రం నుంచి భక్తులు ఆలయానికి పాదయాత్ర నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఉన్న బాయి వద్ద స్నానాలు చేసి తడి బట్టలతో మూల విరాట్టుకు జలాభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పూజలు నిర్వహించారు. పుష్పాలతో దేవున్ని అందంగా అలంకరించారు. శనేశ్వర ఆలయం, నాగ దేవతకు, నవ గ్రాహాల దేవుళ్ల విగ్రహాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రత్యేక క్యూ లైన్ ద్వారా దేవున్ని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లావణ్య, తహసీల్దార్ ఉమాలత, ఆలయ ఈవో బుర్ల ప్రభురాం చంద్రం గుప్తా, ఆలయ మాజీ చైర్మెన్‌లు దోమకొండ శ్రీనివాస్ గుప్తా, అధికారులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలోని కాలభైరవ స్వామి మూలవిరాట్టు



'వరి'దోడుకులు

- తెగుళ్లతో రైతులపై అదనపు భారం
- జిల్లాలో 3.7 లక్షల ఎకరాల్లో వరి సాగు
- తెగుళ్లతో అదనంగా భారమవుతున్న ఖర్చు
- సన్న రకానికి అధికంగా ఎండాకు తెగులు
- ఆదుకోవాలంటున్న అన్నదాతలు

ప్రతికూల వాతావరణం వానాకాలం వరిపైరుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. భారీ వర్షాలతో ఈ సారి వరి పైరుపై తెగుళ్లు విజృంభిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో వరి పైరుపై బ్యాక్టీరియా తీవ్ర ప్రభావం చూపుతోంది. బ్యాక్టీరియా తెగులు బారిన పడి వరి పైరుకు తీవ్ర నష్టం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వదలని వర్షాలతోనే వరిపైరు కంకి పాలు పోసుకొనే దశలో ఆకు ఎండుతెగులు సోకింది. ఆకులు ఎండిపోయి కంకులు పాలు పోసుకోలేకపోవడంతో వరి కంకులు(గింజలు) తాలుగా మారనున్నాయి. ఈ తెగులు నివారణకు ఎన్నిరకాల మందులు పిచికారీ చేసినా అదుపులోకి రాలేదని రైతులు వాపోతున్నారు. ఈ తెగులు బారిన పడిన పొలాల్లో 10 నుంచి 15 బస్తాల దిగుబడి కూడా రావడం కూడా కష్టమేనని అన్నదాతలు అంటున్నారు.

కామారెడ్డి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): వరి పంటపై ఎండాకు తెగులు ప్రభావం జిల్లాలో అధికంగా ఉంది. ఎన్ని రకాల మందులు పిచికారీ చేసినా పురుగు ఉధృతి మాత్రం తగ్గడం లేదు. ఈ తెగుళ్ల కారణంగా పంట దిగుబడిపై ప్రభావం చూపుతోంది. ఆరుగాలం కష్టపడి పంటలను సాగు చేస్తున్న రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. తెగుళ్ల కారణంగా దిగుబడి సగానికి సగం తగ్గే అవకాశాలు ఉందని రైతులు వాపోతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ వర్షాకాలం సాగు (మిగతా 8వ పేజీలో)

కుటుంబం కోసం ప్రతీ మహిళ కష్టపడాలి

- కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): కుటుంబం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం ప్రతీ మహిళ కష్టపడాలని కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగల శుభాకాంక్షలు తెలిపారు. స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాపారరంగంలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో సురేందర్, టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి పాల్గొన్నారు.


కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాల్లో కలెక్టర్

బస్వాపూర్‌లో..

భిక్కనూరు: మండలంలోని బస్వాపూర్ గ్రామంలో మంగళవారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే యువకులు తీరొక్క పూలను సేకరించగా మహిళలు వాటితో అందంగా బతుకమ్మలను పేర్చి సాయంత్రం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో బతుకమ్మలను పెట్టి మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు.

మహమ్మద్‌నగర్: మండలంలోని హసన్‌పల్లి గ్రామంలో మంగళవారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. యువతీ, యువకులు డీజే సౌండ్స్ మధ్య కోలాటాలు, దాండియా ఆడగా, మహిళలు బతుకమ్మ ఆడారు.

సదాశివనగర్: అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ మర్రి సదాశివరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా మహిళలు పెద్దఎత్తున బతుకమ్మలను ఆడారు.

నసురుల్లాబాద్: మండలంలోని మిర్జాపూర్‌లో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు.

లింగంపేట: మండలంలో అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని గండి మాసానిపేట్‌లో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మలను పేర్చి ముఖ్య కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి పాటలతో ఆడిపాడారు. కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నాయి. మున్సిపల్ ఆధ్వర్యంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మున్సిపల్ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు.


బస్వాపూర్‌లో..


లింగంపేటలో..


ఎల్లారెడ్డిలో..

సురక్షిత ప్రయాణం కోసం ట్రాఫిక్ నియమాలు పాటించాలి

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): సురక్షిత ప్రయాణం కోసం ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పలు కూడళ్లను ఏఎస్పీ చైతన్యరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త బస్టాండ్ నుంచి లింగంపేట, ఎల్లారెడ్డి వైపు వెళ్లే వాహన రాకపోకలు సాఫీగా సాగేలా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తనిఖీ చేసి వాహనదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అని, సమష్టి కృషితోనే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రతీ ప్రయాణంలో ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా సురక్షితం అవుతుందని రాంగ్‌రూట్ లేదా అశ్రద్ధగా డ్రైవ్ చేయడం ప్రమాదాలను పెంచుతుందని తెలిపారు. డ్రంకెన్‌డ్రైవ్‌పై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించడం, మద్యం తాగి వాహనాలు నడపకూడదని, అధిక వేగంతో డ్రైవ్ చేయకూడదని, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ మహేష్, పట్టణ ఎస్ఐ నరేష్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ట్రాఫిక్ నియంత్రణపై సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్పీ

క్రైం సమాచారం

కానిస్టేబుల్ సస్పెండ్

మోపాల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మోపాల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ గంగాప్రసాద్ సస్పెండ్ అయినట్లు ఎస్సై సుష్మిత తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఇతరులకు చేరవేస్తున్నట్లు సమాచారం రావడంతో ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అతడిని సస్పెండ్ చేసినట్లు వివరించారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

మాక్లూర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి శివారులో మంగళవారం జూదం ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. వారి నుంచి రూ.4,620 నగదు, 5 సెల్ ఫోన్‌లు, 4 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని వివరించారు.

వృద్ధుడిపై పోక్సో కేసు నమోదు

మోస్రా, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఆరేళ్ల బాలికపై 69ఏళ్ల వృద్ధుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు వర్ని ఎస్సై మహేశ్ సోమవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. చందూర్ మండలం లోని ఓ గ్రామానికి చెందిన బాలిక(6)ను ఇంటి సమీపంలో ఉండే వృద్ధుడు(69) ఆదివారం మాయమాటలు చెప్పి దగ్గరలో ఉన్న కల్లు బట్టీకి తీసుకెళ్లాడు. అక్కడ చిన్నారిపై అత్యాచార యత్నం చేస్తుండగా.. బాలిక బాబాయ్ చూసి వృద్ధుడిపై దాడి చేశాడు. ఈ ఘటనపై చిన్నారి తల్లి పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ మేరకు వృద్ధుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు వివరించారు.

రైలుప్రమాదంలో మహిళ మృతి

ఎల్లారెడ్డి,సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి):పట్టణానికి చెందిన మహిళ హైదరాబాదులోని రైలు ప్రమాదంలో మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ముత్తి సారిక(24) సోమవారం తాండూరు నుంచి రైలులో సనత్‌నగర్ రైల్వేస్టేషన్‌కు వచ్చి ప్లాట్ఫామ్‌పై లగేజీతో నడుస్తుండగా ప్రమాదవశాత్తు రైలు తగిలి అక్కడికక్కడే మృతి చెందిందన్నారు.

12 మంది రౌడీషీటర్ల బైండోవర్

బీర్కూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో గతంలో 12మందిపై రౌడీ షీట్ కేసులు నమోదయ్యాయి. బీర్కూర్ ఎస్సై మహేందర్ వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వారిని తహసీల్దార్ సాయిభుజంగరావు ఎదుట బైండోవర్ చేశారు. ఎన్నికల్లో శాంతియుతంగా ఉండాలని, గొడవల్లో తల దూర్చినా, అల్లర్లకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని, జైలుకు పంపిస్తామని ఎస్సై హెచ్చరించారు.

ఎస్సారెస్పీకి భారీ వరద



39 గేట్ల ద్వారా గోదావరిలోకి విడుదల అవుతున్న నీరు

మెండోర, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 3.35 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోందని ఈఈ చక్రపాణి తెలిపారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద చేరుతుండటంతో వచ్చిన వరదను 39 గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతున్నారు. ఉదయం 3.90 లక్షల క్యూసెక్కుల వరద చేరిక ఉండగా.. సాయంత్రానికి స్వల్పంగా తగ్గింది. ఎగువ నుంచి వరద పెరిగే అవకాశం ఉండటంతో నీటిమట్టం తగ్గిస్తూ గోదావరిలోకి నీటి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు కుడి, కాకతీయ కాలువకు 4000, లక్ష్మీ కాలువకు 150, ఎస్కేప్ గేట్ల ద్వారా 4000, సరస్వతి కాలువకు 400, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం 1084 అడుగులు ఉండగా.. 59 టీఎంసీల నీటి నిల్వ ఉందని వెల్లడించారు.

డీఎస్పీగా నిఖిత.. ఎమ్మెల్యే ప్రశంస



నిఖితరెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాలలో గుత్ప గ్రామానికి చెందిన రైతు కుటుంబంలో జన్మించిన నిఖిత 386వ ర్యాంకు సాధించింది. డీఎస్పీ సాధించి శిక్షణకు ఎంపికైంది. నిఖితరెడ్డిని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మంగళవారం ఘనంగా సన్మానించారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిఖితరెడ్డిని సత్కరించి, అభినందించారు. అసిస్టెంట్ ఇంజినీర్‌గా ఉద్యోగం సాధించి అంతటితో ఆగిపోకుండా సమాజానికి మరింత సేవ చేయాలనే సంకల్పంతో డీఎస్పీగా ఎంపికవడం ఇందూరు జిల్లాకు గర్వకారణమని ఎమ్మెల్యే ధన్‌పాల్ కొనియాడారు. నిఖిత సాధించిన విజయంతో జిల్లా పేరు ప్రతిష్టలు నలుమూలలకు చాటాలన్నారు. నేటి యువతరం నిఖితను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. నిఖిత డీఎస్పీగా సమాజానికి ఉత్తమ సేవలు అందిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట



రాణాలో అభిలాష్, మౌనిక

వేల్పూర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): మండల పోలీసులను మంగళవారం ఓ ప్రేమజంట ఆశ్రయించింది. అంక్సాపూర్‌కు చెందిన బాన్సువాడ అభిలాష్, గడీల మౌనిక ప్రేమించుకుంటున్నారు. వీరి పెళ్లికి ఇరువురి కుటుంబాలు అంగీకరించలేదు. వారిద్దరూ మేజర్లు కావడంతో హైదరాబాద్‌లోని బల్కంపేట్ పెద్దమ్మ తల్లి ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో ఈనెల 28న పెళ్లి చేసుకున్నారు. వారి ఇరు కుటుంబీకుల నుంచి తమకు రక్షణ కల్పించాలంటూ వేల్పూర్ పోలీసులను ఆశ్రయించి పెళ్లి చేసుకున్న విషయాన్ని ఎస్సై సంజీవ్‌కు వివరించారు. ఆయన వారికి ఎస్సై కౌన్సెలింగ్ ఇచ్చిన అనంతరం వారి కుటుంబాలకు పెళ్లిచేసుకున్న విషయాన్ని తెలియజేశారు. వారిని పోలీస్ స్టేషన్‌కు రమ్మని సూచించారు. అభిలాష్ కుటుంబీకులు మాత్రమే స్టేషన్‌కు రావడంతో ఎస్సై వారికి నచ్చజెప్పి పంపించారు. మౌనిక కుటుంబీకులు రాలేదు.

మార్చి 26లోపు పూర్తి చేయాలి



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న రీజినల్ డైరెక్టర్ షాహిద్ మసూద్

సుభాష్‌నగర్, సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): డంపింగ్ యార్డులోని చెత్తను బయోమైనింగ్ చేసే ప్రక్రియను 2026 మార్చి 26లోపు పూర్తి చేయాలని మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ షాహిద్ మసూద్ అధికారులను ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని నాగారంలోని డంపింగ్ యార్డును ఆయన మంగళవారం పరిశీలించారు. బయోమైనింగ్ ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతుందని, ప్రక్రియను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎలాంటి కారణాలు చెప్పకుండా బయోమైనింగ్ ప్రక్రియను పూర్తిచేసి డంపింగ్ యార్డులో చెత్త లేకుండా చూడాలని కోరారు. పొడి, తడి చెత్తను వేరు చేసి ప్రక్రియ వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. రీజినల్ డైరెక్టర్ వెంట డిప్యూటీ కమిషనర్ రవిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభుదాస్, కాంట్రాక్టర్లు, బయోమైనింగ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బతుకమ్మ పాట, పోస్టర్ల ఆవిష్కరణ



పాట, పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

కమ్మర్‌పల్లి,సెప్టెంబరు01: (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ పండగ బతుకమ్మ అని ఎస్సై అనిల్‌రెడ్డి అన్నారు. కమ్మర్‌పల్లి ఐకేపీ కార్యాలయంలో గ్రామానికి చెందిన కొత్తపల్లి సాగర్, ఉప్లూర్‌కు చెందిన సుంకరి విజయ్ నిర్మించిన కోలమ్మ కోలో.. బతుకమ్మ కోలో పాటను, పాటకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎంఈవో ఆంధ్రయ్య, ఏపీఎం కిరణ్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఒకవైపు ప్రకృతిని మరోవైపు ఆడపడుచులను ఆరాధించే పండగ బతుకమ్మ అని.. ఇలాంటి పండగపై పాట రచయిత, సింగర్ సాగర్, నిర్మాత విజయ్‌ని ఎస్సై అభినందించారు. ఈ పాటని నైనిట్యూన్ యూట్యూబ్‌చానల్‌ను సబ్‌స్క్రైబ్ చేసి కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీలు భాగ్యలక్ష్మీ, రవి, పీర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి ధాన్యం కొనుగోళ్లు

సుభాష్‌నగర్,సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి):రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు, కేంద్రాల నిర్వాహకులు కృషి చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ముందస్తు పంటవేసిన ప్రాంతాల్లో దిగుబడులు వస్తున్న దృష్ట్యా అక్టోబర్ 5 నుంచి కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికాకుండా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. తేమ కొలిచే, తూకం యంత్రాలు, టార్పాలిన్‌లు, హమాలీలను అందుబాటులో ఉంచాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, డీఎస్‌వో అర్వింద్‌రెడ్డి, సివిల్ సప్లై డీఎం శ్రీకాంత్‌రెడ్డి, జిల్లాసహకారశాఖఅధికారి శ్రీనివాస్, డీఏవో గోవింద్, మార్కెటింగ్ శాఖ ఏడీ గంగుబాయి, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నేతలు

నవీపేట,సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచ గోదావరి రోడ్డు బ్రిడ్జి వద్ద దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని బీజేపీ నేతలు మంగళవారం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు పలువురు నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివెళ్లారు. యంచ గోదావరి వద్ద పెద్దఎత్తున దుర్గామాత విగ్రహాలను జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలి వచ్చే అవకాశం ఉన్నందున బ్రిడ్జి వద్ద లైటింగ్, క్రేన్ సౌకర్యంతో పాటు గజఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు సరిన్, శైలేష్‌కుమార్, రాజేందర్‌గౌడ్, భూషణ్, రాజశేఖర్, నాగభూషణ్ తదితరులున్నారు.

వివాహితపై సామూహిక అత్యాచారం

నిజామాబాద్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఓ వివాహితపై గ్యాంగ్ రేప్ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. డిచ్‌పల్లి మండలానికి చెందిన వివాహిత(25)కు నగరంలోని ఆటోనగర్‌కు చెందిన ఒకరు ఇటీవల పరిచయమయ్యాడు. నిందితుడు సెంట్రింగ్ పనిచేసే క్రమంలో బిల్డింగ్ ఎదురుగా గల ఇంటికి చెందిన వివాహితతో పరిచయం పెంచుకున్నాడు. ఆమెను, కుమారుడితో పాటు మాయమాటలు చెప్పి రూరల్ మండలంలోని ఓ ఇంటికి తీసుకెళ్లాడు. ఈనెల 11న రాత్రి వివాహితకు, ఆమె కుమారుడికి తినే వాటిలో మత్తుపదార్థం ఇచ్చి స్పృహకోల్పోయేలా చేశాడు. అక్కడ నిందితుడితో పాటు మరో ఇద్దరు ఆమెపై అత్యాచారం చేశారు. కొన్నిరోజులుగా ఆమెపై ముగ్గురు పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఈనెల26న ముప్కాల్ మండలంలోని ఓ ఇంటివద్ద వివాహితపై మొదటివ్యక్తి అత్యాచారం చేశాడు. ఈనెల 27న నాగారం తీసుకెళ్లి ముల్‌సాబ్‌ను కలిసి వస్తానని చెప్పి పరారయ్యాడు. బాధితురాలు తనపై జరిగిన అఘాయిత్యంపై రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదుచేయగా.. కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

హిందువుల ఐక్యతకు ఆర్ఎస్ఎస్ కృషి



మాట్లాడుతున్న పేట గంగారెడ్డి.

బోధన్,సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని ఇందూర్ జిల్లా సహ కార్యవాహ పేట గంగారెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఏకచక్రనగర్ బస్తీ శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు. 1952లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖల్లో విభిన్న రంగాల్లో దేశభక్తి పూరిత హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. హిందువులలో ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. ప్రపంచంలో వివిధ మతాలను సమన్వయపర్చే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయన్నారు. దేశ అభివృద్ధి, హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో నాయకుడు కర్నె శ్రీనివాస్, ప్రముఖులు, హిందు యువత తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దు



క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై సుష్మిత

మోపాల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ యువత మత్తు పదార్థాలకు అలవాటై తమ జీవితాలను పాడు చేసుకోవద్దని మోపాల్ ఎస్సై సుష్మిత అన్నారు. మంగళవారం మోపాల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువకులు మత్తుపదార్థాలకు బానిస కావద్దని, ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. దసరా సెలవులు ఉండటంతో యువత చెడు మార్గానికి వెళ్లకుండా ఉండేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నాగభూషణంతో పాటు సిబ్బంది, వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

కమ్మర్‌పల్లి,సెప్టెంబరు30:(ఆంధ్రజ్యోతి): మండలంలోని హాసాకొత్తూర్‌కు చెందిన ఆరుగురికి మంజూరైన రూ.1.16 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీన్ మంగళవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన చిన్న సాయన్నకు రూ.44 వేలు, జ్యోతికి రూ.27 వేలు, లతకు రూ.16వేలు, పద్మకు రూ.6 వేలు, పూర్ణకు రూ.8 వేలు, లక్ష్మీరాజంకు రూ.15 వేల చెక్కులను కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సునీల్ కుమార్ మంజూరుచేయించారని చెప్పారు. ఈ సందర్భంగా బాధితులు సునీల్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, గంగాధర్, మనోహర్, శ్రీకాంత్, రాజేశ్వర్, మోహన్‌నాయక్, శ్రీధర్, దశ రాజేశ్వర్, గంగాధర్, పురుశోత్తం, ధర్మయ్య, రాజారాం, రవి, తదితరులు పాల్గొన్నారు.

● మోర్తాడ్, సెప్టెంబరు, 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపూర్, మోర్తాడ్, దొన్కల్‌లో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నేతలు పంపిణీ చేశారు. తిమ్మాపూర్‌లో పాలెం నర్సయ్యకు రూ. 14వేలు, సోమ పెద్ద గంగారాంనకు రూ. 60వేలు, రాచర్ల రమేష్‌కు రూ.29వేలు, నూతుల నర్సయ్యకు రూ.54వేలు, రాజ మల్లుకు రూ. 42వేలు, రాజేందర్‌కు రూ. 5వేల చెక్కులను అందజేశారు. దొన్కల్‌లో గడ్డం అనిల్, రవి, రాజ్‌కుమార్ చెక్కులను పంపిణీ చేశారు. మోర్తాడ్‌లో పలువురు బాధితులకు కాంగ్రెస్ నాయకులు ఫుప్పాల అశోక్, గిర్మాజి గోపి, గడ్డం మహిపాల్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో గిర్మాజి గంగాధర్, నవీద్, నసీర్, శ్రీధర్, విక్రంగౌడ్, భూపతి, గంగాధర్ గౌడ్, బాబు, అంజాద్ పాల్గొన్నారు.

● ముప్కాల్,సెప్టెంబరు,30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండలాఅధ్యక్షుడు ముత్యంరెడ్డి లబ్దిదారులకు మంగళవారం అందజేశారు. మేజర్ చిన్న రాజన్నకు రూ.17వేలు, మెట్టు రాజుకు రూ.15వేలు, గుమ్మడి భూదేవికి రూ.40వేలు, రాజశ్రీకి రూ.50వేల చెక్కులను మంజూరు చేయించిన రాష్ట్ర ఖనిజాభివృద్ధి ఛైర్మన్ ఈరవత్రి అనిల్, కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రవి, సాగర్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

సుభాష్‌నగర్, సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): రోటరీక్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరాన్ని ఖలీల్‌వాడిలోని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. 10 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు నర్సింహారావు, సెక్రెటరీ రమేష్, రంజిత్‌సింగ్ ఠాకూర్, డాక్టర్ వినోద్‌పవార్, చంద్రశేఖర్, శంకర్, నీతిశేఖర్, సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన కమ్మర్‌పల్లి



బోనాలతో ఊరేంగిపులో పాల్గొన్న మహిళలు

కమ్మర్‌పల్లి,సెప్టెంబరు30:(ఆంధ్రజ్యోతి): దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కమ్మర్‌పల్లిలో మంగళవారం రాత్రి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు నిర్వహించారు. కులసంఘాల వారీగా ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనంతో ఊరేగింపులో పాల్గొన్నారు. పెద్దమ్మ దేవాలయం నుంచి ప్రధాన రహదారి గుండా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు బోగ రామస్వామి, బుచ్చిమల్లయ్య, తిరుపతి, వీడీసీ సభ్యులు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ముగిసిన అంత్యక్రియలు



రూరల్ ఎమ్మెల్యే తల్లి పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి మండవ

ఇందూరు, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ సోమవారం మృతిచెందగా ఆమె అంత్యక్రియలు మంగళవారం జరిగాయి. నగరంలోని బైపాస్ రోడ్ అశోక టౌన్‌షిప్ నుంచి మొదలైన అంతిమయాత్ర గూపన్‌పల్లి వైకుంఠధామం వరకు కొనసాగింది. పెద్దసంఖ్యలో ఎమ్మెల్యే అభిమానులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు లక్ష్మీనర్సమ్మ పార్థివదేహానికి ఎమ్మెల్యేలు ధన్‌పాల్, రాకేష్ రెడ్డి, మాజీమంత్రి మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, కార్పొరేషన్ల ఛైర్మన్లు ఈరవత్రిఅనిల్, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్‌రెడ్డి, తాహెర్‌బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తదితరులు నివాళులు అర్పించారు.

కుప్పకూలిన ఇల్లు

బీర్కూర్,సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): వర్షాల ధాటికి పెంకుటిండ్లు తడిసిముద్దయ్యాయి. మండల కేంద్రానికి చెందిన లక్క గంగాధర్‌కు పాత పెంకుటిలుంది. వర్షాలకు ఇంటిపై మట్టి కొట్టుకుపోయినా.. అందులోనే కుటుంబీకులతో ఉంటున్నారు. సోమవారం రాత్రి ఇంట్లో నిద్రించారు. అర్ధరాత్రి తరువాత ఇంటిపై భాగాన శబ్దాలు రావడంతో అందరూ భయంతో బయటకు రాగా.. కొద్దిసేపటికే ఇల్లు ఒక్కసారిగా కుప్ప కూలింది.

సెల్‌ఫోన్‌ల అప్పగింత

సుభాష్‌నగర్, సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): నగరంలోని 3టౌన్ పరిధిలో పోగొట్టుకున్న 32 సెల్‌ఫోన్‌లను పోలీసులు బాధితులకు అందజేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో రిపోర్ట్ చేయాలని ఎస్‌హెచ్‌వో హరిబాబు సూచించారు. సిమ్ బ్లాక్ చేసి కొత్తది తీసుకోవాలన్నారు. ఫోన్‌లను కనిపెట్టడంలో ప్రతిభ చూపిన కానిస్టేబుల్ సాగర్‌ను ఆయన అభినందించారు.

రూ.2.40లక్షల విరాళం

డొంకేశ్వర్, సెప్టెంబరు30 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని జీజీ నడ్కుడలో దుర్గామాత మండప నిర్మాణా నికి గ్రామానికి చెందిన మైస గంగు బాయి, రాజలింగం దంపతులు మంగళవారం విరాళం అందించారు. రూ.2.40 లక్షలను మండప కమిటీ సభ్యులకు అందించారు. దాతలను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి సేవ చేయడం గొప్ప విషయమని, వీరు అందరికీ ఆదర్శమని స్థానికులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బట్టు సంజీవ్ నాందేవ్, రజినీకాంత్, గంగమల్లు, తదితరులు పాల్గొన్నారు.

జన్నేపల్లిలో వైభవంగా తెప్పోత్సవం



తెప్పోత్సవంలో పాల్గొన్న మైనంపల్లి

నవీపేట,సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లిలో మంగళవారం రాత్రి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక మైనంపల్లి గెస్టహౌస్‌లో ఉన్న దుర్గామాత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కొలనులో అమ్మవారిని హంస వాహనంపై ఉంచి తెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన పలువురు నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నేతలు



ఎమ్మెల్యే, అజారుద్దీన్‌తో బోధన్ నాయకులు

బోధన్,సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో పాటు మాజీ క్రికెట్ కెప్టెన్ హజరుద్దీన్‌ను మంగళవారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇల్తెపు శంకర్, గణపతి రెడ్డి దసరా పండుగ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ ఎన్నికల అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. బోధన్, సాలూర మండలాల్లో భారీ మెజారిటీతో ఎంపీపీ, జడ్పీటీసీలతో పాటు సర్పంచ్‌లను గెలిపించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపారు.

రైతులు, పాలకవర్గంతో సొసైటీ దినదినాభివృద్ధి



మాట్లాడుతున్న చైర్మన్ జనార్దన్

సాలూర,సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): రైతులు, పాలకవర్గం, సంఘ కార్యదర్శి, సిబ్బందితో సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దినదినాభివృద్ధి చెందిందని సంఘ చైర్మన్ అల్లె జనార్ధన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆయన అధ్యక్షతన మహాజన సభను నిర్వహించారు. సంఘ సీఈవో బస్వంత్ రావు 2024-25 వార్షిక నివేదికను సమర్పించగా రైతులు, పాలకవర్గం సమక్షంలో ఆడిట్ రిపోర్ట్ ప్రకారం వార్షిక నివేదికను ఆమోదించారు. 2025-26 అర్థ వార్షికకు సంబంధించిన జమ ఖర్చులను సీఈవో పాలకవర్గం, రైతులకు వివరించారు. జమ ఖర్చు నివేదికలకు సంబంధించిన అంశాలకు ఆమోదం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం చెల్లించాలని, పంటను సొసైటీల ద్వారా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో పంటల విక్రయాలకు అనుమతి ఇవ్వాలని రైతులు మహాజన సభలో సంఘ పాలకవర్గానికి విన్నవించారు. సభలో సంఘ వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, సంఘ డైరెక్టర్లు, రైతులు, తదితరులున్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి

ఆర్మూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. మంగళవారం అంకాపూర్‌లోని పీఏసీఎస్ కార్యాలయంలో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో రైతులకు పూర్తిస్థాయి రుణాలు చేయాలని సన్నరకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. మహాజన సభలో కార్యదర్శి శ్యాం జమఖర్చుల నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, మానిటరింగ్ అధికారి రవీందర్‌సింగ్, సీఈవో శ్యాం పాల్గొన్నారు.

బోనస్ వెంటనే చెల్లించాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రమావతి

నవీపేట,సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): గత యాసంగి సీజన్‌లో కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి వెంటనే బోనస్ చెల్లించాలని నవీపేట సొసైటీ మహజన సభలో తీర్మానించారు. మంగళవారం నవీపేట సొసైటీ కార్యాలయం ఆవరణలో జరిగిన మహాజన సభలో పలు తీర్మానాలు ఆమోదించారు. రూ.2 లక్షల రుణమాఫీ వర్తించని, రైతులకు వారి రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని తీర్మానించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన జమ ఖర్చుల వివరాలు, అంచన బడ్జెట్ వ్యయం వివరాలను సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి చైర్‌పర్సన్ .రమావతి, సొసైటీ కార్యదర్శి మహేష్, సభ్యులు పాల్గొన్నారు.

రెంజర్ల సొసైటీలో మహాజన సభ



మహాజనసభలో లావాదేవీలు చదివి వినిపిస్తున్న సొసైటీ సెక్రటరీ గంగాధర్

ముప్కాల్, సెప్టెంబరు, 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని రెంజర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం సొసైటీ అధ్యక్షుడు గంగాధర్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. సొసైటీ సెక్రటరీ గంగాధర్ ఆర్థిక లావాదేవీలు, జమ ఖర్చులు చదివి వినిపించారు. కార్యక్రమంలో సొసైటీ ఉపా ధ్యక్షుడు ముస్కు సంతోష్‌రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రమేష్, కోమటి శెట్టి చింటు, క్యాతం గంగారెడ్డి, రాజన్న, దాసరి నర్సయ్య, బుద్ధి ప్రసాద్, సొసైటీ సెక్రటరీ గంగాధర్, సొసైటీ సిబ్బంది, సొసైటీ క్లస్టర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలి

● బోధన్ ఏసీపీ శ్రీనివాస్

బోధన్,సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): దుర్గామాత నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సార్వజనిక్ ఉత్సవ కమిటీ సభ్యులచే పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్గామాత నిమజ్జనంలో డీజే నిషేధించబడిందని, డీజేలతో కలిగే అనర్థాలను వివరించారు. నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

సంవృద్ధి గ్రామ పంచాయతీగా వేల్పూర్

వేల్పూర్, సెప్టెంబరు, 30(ఆంధ్రజ్యోతి): సంవృద్ధి గ్రామ పంచాయతీగా వేల్పూర్ ఎంపికైంది. మంగళవారం హైదరాబాద్ నుంచి నోడల్ అధికారి బీఎస్ఎన్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ మృదుపాణి, నిజామాబాద్ సబ్ ఇంజినీర్ హన్మాన్‌సింగ్ వేల్పూర్ జీపీని సందర్శించారు. సంవృది జీపీగా ఎంపిక వల్ల ఇక్కడ అన్ని రకాల ఇంటర్‌నెట్‌తో పాటు ఇతర సదుపాయాల గురించి మృదుపాణి వివరించారు. ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. .కార్యక్రమంలో నిజామాబాద్ బీఎస్ఎన్ఎల్ సబ్ ఇంజినీర్ హన్మాన్‌సింగ్, స్థానిక జీపీ కార్యదర్శి వినోద్ కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ సిబ్బందికి ఘన వీడ్కోలు



సిబ్బందిని సన్మానిస్తున్న సీపీ

సుభాష్‌నగర్, సెప్టెంబరు30(ఆంధ్రజ్యోతి): పోలీస్ శాఖలో పనిచేసి పదవీ విరమణ చేసిన సిబ్బందిని సీపీ సాయిచైతన్య ఘనంగా సన్మానించారు. జిల్లాకేంద్రంలోని కమిషనరేట్‌లో ఎస్సై బాబు రావు, నసీర్ ఉద్దీ న్, ఆఫీస్ సూపరింటెండెంట్ వనజరాణిలకు జ్ఞాపిక పత్రాలు అందజేసి, శాలువాలతో సన్మానించి అభినందించారు. ఎలాంటి మచ్చ లేకుండా పదవీ విరమణ చేయడం గొప్ప విషయమని సీపీ పేర్కొన్నారు. పోలీస్ శాఖకు అందించిన సేవలు ఘనసీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో వారు చూపిన ప్రతిభ మరెందరికో స్ఫూర్తినిస్తుందని సీపీ కొనియాడారు. సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్‌అలీ, స్పెషల్‌బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, 1టౌన్ ఎస్‌హెచ్‌వో రఘువీర్, ఎస్సై ఆరీఫ్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న తుకారాం

ఎన్నికలకు బీజేపీ సిద్ధం

మద్నూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని మద్నూర్ మండల బీజేపీ అధ్యక్షుడు తెప్ప తుకారాం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మద్నూర్ మండల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అహర్నిశలు కష్టపడి పార్టీ విజయం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. తులావార్ సంతోష్, హన్మాండ్లు, శంకర్ పటేల్, పండిత్ రావు పటేల్ ప్రధాన కార్యదర్శులు, గ్రామ బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు ఉన్నారు.

విజేతలకు బహుమతులు

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని భిక్కనూరు గ్రామంలో సృజన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల ఫైనల్స్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహాకులు మాట్లాడుతూ.. కబడ్డీ టోర్నీలో 32 జట్లు పాల్గొన్నాయని, వీటిలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.11వేలు, రెండవ బహుమతిగా రూ.5వేలు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

పండుటాకులకు భరోసా



- వృద్ధ తల్లిదండ్రులను విస్మరిస్తే ఆస్తులు వాపస్
- సంరక్షణ చట్టానికి రాష్ట్ర సర్కారు సవరణ
- నిర్ణీత గడువులో పరిష్కరించేలా మార్గదర్శకాలు
- ఉత్తర్వుల అమలుకు ఆర్డీవోలకు అధికారాలు
- నేడు ప్రపంచ వృద్ధుల దినోత్సవం

నిజామాబాద్ లీగల్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): వృద్ధ తల్లిదండ్రుల సంక్షేమానికి ప్రభుత్వం చరలు తీసుకుంటోంది. వృదులకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజెన్స్ చట్టం-2011లో పలు కీలక మార్పులు చేసింది. సంరక్షణను పట్టించుకోని తమ పిల్లల నుంచి ఇప్పటి వరకు గిఫ్ట్‌గా ఇచ్చిన ఆస్తులనే తీసుకొనే అవకాశం ఉండగా, తాజాగా ఇకపై రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులనూ తిరిగి తమ పేరిట బదలాయించుకునేలా చట్టాన్ని సవరించింది. అదీగాక ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలుకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, ఆర్డీవోలకు అధికారాలను కట్టబెట్టింది. నేడు ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా కొన్ని కీలకాంశాలు...

● తల్లిదండ్రులు, వృద్ధుల మెయింటెనెన్స్ ట్రిబ్యునల్‌లోనే ఆస్తుల బదాలయింపు అంశం కూడా ఉండేది. ఆర్డీవోనే ఫిర్యాదులను స్వీకరించేవారు. అక్కడ న్యాయం జరగకపోతే అప్పిలేట్ అధికారి అయిన కలెక్టర్‌కు ఫిర్యాదు చేసుకొనే అవకాశం ఉన్నది. ప్రస్తుతం ఆర్డీవో వద్ద మెయింటెనెన్స్ ఫిర్యాదులను మాత్రమే స్వీకరించనున్నారు.

● ఆస్తుల బదలాయింపు అంశాన్ని పరిష్కరించే బాధ్యతను కలెక్టర్‌కు బదలాయించారు. ఇకపై తొలుత నేరుగా కలెక్టర్‌కే దరఖాస్తు చేసుకోవాలి. న్యాయం జరగకపోతే అప్పీలేట్ అధికారి/వయోవృద్ధుల సంక్షేమశాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేయాలి.

● ఇప్పటి వరకు ఆస్తులను తిరిగి తల్లిదండ్రుల పేరు మీదకు బదలాయించేందుకు అనేక కారణాలను చూపాల్సి ఉండేది. ప్రస్తుతం అలా కాకుండా పిల్లలు తమను సరిగా చూసుకోవటం లేదని చెప్తే ఆస్తులను వెనక్కి బదలాయిస్తారు. జీవనభృతి పెంచాలని కోరుతూ తల్లిదండ్రులు, వృద్ధులు తిరిగి ట్రిబ్యునల్‌లను ఆశ్రయించవచ్చు.

● గతంలో మెయింటెనెన్స్, ఆస్తుల బదలాయింపు అధికారాలను చట్టం పోలీసులకు కట్టబెట్టింది. అయితే పోలీసులు నేరుగా జోక్యం చేసుకోలేని పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో ఆ అధికారాలను ప్రస్తుతం ఆర్డీవో, కలెక్టర్‌కు కట్టబెట్టారు. వారు పోలీసులకు ఉత్తర్వులను జారీచేసి ట్రిబ్యునల్ తీర్పును అమలు చేస్తారు.

ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చు..



తెలంగాణ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజెన్స్ చట్టం-2011 ప్రకారం తల్లిదండ్రులు, వృద్ధులను నిరాదరణకు గురి చేసినా, జీవన భృతి కల్పించని పిల్లల నుంచి గిఫ్ట్‌గా రాసిచ్చిన ఆస్తులను మాత్రమే ఇప్పటివరకు వెనక్కి తీసుకొనే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆ గిఫ్ట్‌డీడ్ ఆస్తులతో పాటు, రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులను కూడా వెనక్కి తీసుకొనేలా చట్టాన్ని ప్రభుత్వం సవరించింది. ఇప్పటి వరకు ట్రిబ్యునల్‌లో దాఖలైన ఫిర్యాదుల పరిష్కారానికి గతంలో నిర్ణీత కాలపరిమితి లేదు. ప్రస్తుతం 90 రోజుల్లోగా పరిష్కరించాలి. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మరో 30 రోజులు పొడగించవచ్చు. ఆస్తుల బదలాయింపు ఫిర్యాదులపై 15 రోజుల్లోగా కలెక్టర్ స్పందించాలి. tgseniorcitizens.cgg.gov.in పోర్టల్ ద్వారా ఫిర్యాదులను తీసుకొనేలా చర్యలు చేపట్టింది. పోర్టల్‌లోనే దరఖాస్తు ఫారాలు, నిబంధనలు, ఇతర మార్గదర్శకాలను పొందుపరుస్తుంది.

● వెంకటేశ్వర్లు, సివిల్ న్యాయవాది



హోమం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, సీపీ

చండీయాగంలో పాల్గొన్న కలెక్టర్, సీపీ

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన దుర్గాపరమేశ్వరి మాత మందిరంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం చండీయాగం హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, పోలీస్ కమీషనర్ సాయిచైతన్య దంపతులతో కలిసి హోమ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు బస్వారెడ్డి, రామచంద్రరావు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియ, బోధన్ సలబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఎంహెచ్‌వో రాజశ్రీ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్ ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ఎన్నికల్లో సీపీఐని ఆదరించండి

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐని ఆదరించాలని సీపీఐ నాయకులు కంజర భూమయ్య, పి.సుధాకర్‌లు ఓటర్లను కోరారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలతో సత్సంబంధాలు ఉండి ప్రజాసమస్యలు పరిష్కరించే వారినే ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులను ఎన్నుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేస్తే గ్రామాలు అభివృద్ధి అవుతాయని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాజిరెడ్డి, ఓమయ్య, రాజేశ్వర్, స్వరూపరాణి, రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ భర్త మృతి

నసురుల్లాబాద్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి బీర్కూర్ మండల మాజీ ఎంపీపీ, నసురుల్లాబాద్ మండలం అంకోల్ తండాకు చెందిన లక్ష్మీ భర్త శంకర్ నాయక్ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ మంగళవారం అంకోల్ తాండా చేరుకుని శంకర్ నాయక్ మృత దేహనికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నాయకులు, తాండవాసులు, ఉన్నారు.

దశావతారంలో ఆకట్టుకున్న చిన్నారులు



దశావతారాల్లో చిన్నారులు

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గోనె రెడ్డి సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ మందిరం లో నెలకొల్పిన దుర్గామాత మందిరం వద్ద దశావతారంలో చిన్నారులు ఆకట్టుకున్నారు. 9వ రోజు అయిన మంగళవారం రోజు చిన్నారులతో దశావతారాలను ప్రదర్శించారు. సాయంత్రం మండపం వద్ద హోమం కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మాలాధారణ చేసిన స్వాములు. అంతిరెడ్డి విజయపాల్ రెడ్డి. బాల్ రెడ్డి. రామ్‌రెడ్డి. సాయిరెడ్డి. సాగర్‌రెడ్డి. ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడ్ పడింది.. రాతలు తుడిచారు



నాగిరెడ్డిపేటలో గోడలపై ప్రచార రాతలను తుడిచేస్తున్న సిబ్బంది

నాగిరెడ్డిపేట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ కూసినందున నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో అధికారులు ఎన్నికల కోడ్ ను అమలు చేస్తున్నారు. మండల కేంద్రంలో మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బంది రాజకీయ గోడ రాతలను రంగులు వేసి తుడి చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని కోరుతున్నారు.



మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి

కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలి

నిజామాబాద్ కల్చరల్, జక్రాన్‌పల్లి, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దేశంలో అమానుష కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పిలుపునిచ్చారు. మహాత్మజ్యోతిరావుపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని కోటగల్లి నీలంరాంచంద్రయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రామిక వర్గాలను కులాల వారీగా విభజించిన కుల వ్యవస్థను, దానిని కాపాడుతున్న మనువాదాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో జ్యోతిరావుపూలే సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారని అన్నారు. ప్రభుత్వాలు కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేల్పూర్ భూమయ్య, నీలంసాయిబాబా, జేపీ గంగాధర్, శివకుమార్, సత్యం, నర్సయ్య, రమేష్, నాతన్, రాజు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

● భారతదేశాన్ని కుల వ్యవస్థ పీడిస్తుందని, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. మంగళవారం జక్రాన్‌పల్లిలో న్యూడెమోక్రసి ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి సూర్యశివాజీ అధ్యక్షతన కుల నిర్మూలన చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో దాసు మాట్లాడుతూ.. దేశంలో జ్యోతిరావ్ పూలే కుల నిర్మూలన కోసం సత్యశోధక సంస్థను ఏర్పాటుచేసి మానవ సమాజాన్ని కుల రహిత సమాజంగా మార్చాలని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి సూర్య శివాజీ, భీమ్‌గల్, నందిపేట్ సబ్ డివిజన్ న్యూడెమోక్రసీ కార్యదర్శులు బాలయ్య, అబ్దుల్, పీడీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రిన్స్, ఐఎఫ్‌టీయు నాయకులు సొప్పరి గంగాధర్, సాయన్న, రాజన్న, సీఐటీయూ నాయకులు వెంకటేష్, ప్రగతి శీల యూనియన్ నాయకులు నీల, అమృత, సౌమ్య, అరుణోదయ కళాకారులు మోహన్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

బీర్కూర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మంగళవారం డీఎల్‌పీఓ ప్రసాద్ బీర్కూర్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన ఎంపిడిఓ మహబూబ్‌తో కలిసి బీర్కూర్ ప్రభుత్వ పాఠశాలకు విచ్చేశారు. పోలింగ్ కేంద్రంలో వసతులను పరిశీలించారు. మరుగుదొడ్లు, తాగు నీరు, విద్యుత్ సౌకర్యం, ర్యాంపు తదితర వసతులపై ఆయన ఆరా తీశారు. ఎన్నికలకు సిద్ధం చేసి ఉంచాలని ఆయన ఎంపిడిఓను ఆదేశించారు. ఆయన వెంట ఎంపిడిఓ మహబూబ్, పంచాయతీ కార్యదర్శి గంగారాంలు ఉన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో ప్రసాద్

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలి: ఎమ్మెల్యే

భీమ్‌గల్, సెప్టెంబరు, 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మద్దతు ధర ఇవ్వాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బడా భీమ్‌గల్ గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చారు. బడా భీమ్‌గల్ నుంచి అక్లూర్ వెళ్లే దారిలో రోడ్డుపై పోసిన మక్కలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మక్కల ధర రూ.2400 మద్దతు ధరతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అదనంగా రూ.400 ఇచ్చి మొత్తంగా రూ.2800కు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులకు రూ.1600కే అమ్ముకొని రైతులు నష్టపోతున్నారని అన్నారు. రైతుల బాధలు పట్టించుకోని ముఖ్యమంత్రి ఉండి ఏం లాభమని అన్నారు. ఇప్పటికే వర్షాల కారణంగా మక్కలను మొత్తం ఫంగస్ వచ్చింది. ఈ కారణంగా రైతులు ఇంకా నష్టపోయే అవకాశం ఉందని, ప్రభుత్వం వెంటనే అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, లేకుంటే రైతుల ఉసురు తగులుతుందని అన్నారు. మద్దతు ధర ఇచ్చే వరకు బీఆర్‌ఎస్ రైతుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునే ఉంటుందని అన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

● మోసపూరిత హామీలపై బాకీ కార్డ్ తయారు చేశాం

సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మోసపూరిత హామీలపై కాంగ్రెస్ బాకీ కార్డ్ తయారు చేశామని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బడాభీమ్‌గల్‌లో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మోసపురిత మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు బంగారం లాంటి కేసీఆర్‌ను కాదని రేవంత్‌రెడ్డిని గద్దెలు ఎక్కించారన్నారు. పెన్షన్‌లు రూ.4వేలకు పెంచుతామని హామీ ఇచ్చి మహిళలను మోసగించారన్నారు. ప్రతీ మహిళలకు రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చి 22 నెలలు గడిచినా ఇప్పటి వరకు మహిళలకు వచ్చిన ధాఖలాలు లేవన్నారు. రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మరోసారి మోసగించారని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. పసుపు బోర్డు తెచ్చి మద్దతు ధర ఇస్తామని బాండుపేపర్ రాసిచ్చిన విషయాన్ని మర్చిపోయారా అని ఎంపీ అర్వింద్‌ను ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ అర్వింద్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు



విజయదశమి వేడుకల్లో మాట్లాడుతున్న ఇందూరు విభాగ ప్రచారక్

మద్నూర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖ దేశ భక్తులను తయారుచేస్తుందని ఇందూర్ విభాగ ప్రచారక్ శివ కుమార్ అన్నారు. మంగళవారం మద్నూర్ మండలం మేనూర్ గ్రామంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలను ఘనంగా జరుపుకొన్నా రు. ముఖ్య అతిథిగా అయోధ్య కరసేవకులు సాయగౌడ్ పాల్గొనగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఇందూర్ విభాగ ప్రచారక్ శివకుమార్ జి. స్వయంసేవలకు దిశానిర్దేశం చేశారు. భారతదేశాన్ని ఉన్నత స్థాయిలో తీసుకెళ్లడానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కృషి చేస్తుందని గుర్తు చేశారు. 1925 విజయదశమి రోజు ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ శాఖలు నేడు లక్షలాదిగా గ్రామాల్లో నడుస్తున్నాయని, ఈ విజయదశమి నాటికి వందేళ్లు పూర్తయితున్న సందర్భంగా పంచ పరివర్తన కార్యక్రమాన్ని మాననీయ సరసంగ్ చాలక్ మోహన్ భగవత్ ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. భారతదేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు. విజయ దశమి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కార్యక్రమానికి వచ్చిన పెద్దలు తమ పిల్లలను నిత్య శాఖకు పంపించాలని తెలిపారు.

● పూలతో స్వాగతం పలికిన గ్రామస్థులు

మద్నూర్ మండలం మేనూర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో స్వయం సేవకులు పద సంచాలన్ నిర్వహించారు. వారిపై మహిళలు పూలు చల్లి స్వాగతం పలికారు.

జనచైతన్య బైక్ యాత్ర

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): గంజాయి డ్రగ్స్ రహిత సమాజం కోసం సూర్యపేట జిల్లాకు చెందిన రాచకొండ టీచర్, సామాజిక కార్యకర్త ప్రభాకర్ చేపట్టిన జనచైతన్య బైక్ యాత్ర మంగళవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. సుమారు 1800 కి.మీ.లు తిరిగి యువతను ప్రజలను, జన చైతన్యం చేసి మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు తీసుకోవడంలో జరిగే అనర్థాలను వివరించారు. జిల్లా కేంద్రంలో వివిధ ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి

● అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

బిచ్కుంద, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): బిచ్కుంద మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ అప్ప శెట్కార్ మంగళవారం నిద్రలోనే తుది శ్వాస విడిచారు. జుక్కల్ నియోజకవర్గానికి అనుభవజ్ఞులైన రాజకీయ వేత్తగా పేరుగాడించారు. ఆయన మృతదేహాన్ని కడసారి చూసేందుకు వేలాది సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, ఎంపీ సురేష్‌శెట్కార్, మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యేలు గంగారాం, అరుణతార, హన్మంత్‌షిండే, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తదితరులు నివాళ్లు అర్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన ఎనలేని సేవలు అందించారని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు, ఎంపీ సురేష్‌షెట్కార్, మాజీ ఎంపీ బీబీ పాటిల్‌లు పాడే మోశారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసానిచ్చారు.

అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే



ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే

బాన్సువాడటౌన్ , సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతీ స్వామీజీ అన్నారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామీజీ శ్రీ విద్యాజ్ఞాన సరస్వతీ దేవి ఆలయానికి వచ్చారు. అమ్మవారి నామాన్ని నిత్యం స్మరించాలని, జన్మను సార్థకం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు , బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు స్వామీజీని దర్శనం చేసుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. భక్తులు అధికంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

దుర్గామాతకు మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నాగిరెడ్డిపేట, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గోపాల్‌పేట్‌లో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద మంగళవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ దుర్గామాతను దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. అనంతరం గోపాల్ పేట్ గ్రామానికి చెందిన బెస్త నవనీత, సంగయ్య దంపతుల కూతురు బెస్త కావేరి ఎంబీబీఎస్‌లో సీటు సాధించినందున దుర్గామాత మండపం వద్ద విద్యార్థిని బెస్త కావేరికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, మండల పార్టీ నాయకులు వంశీకృష్ణ గౌడ్, ఫరీద్, సంతోష్ గౌడ్, లక్ష్మీకాంతం, హన్మంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే జాజాల

ఇక సంగ్రామమే!

(5వ పేజీ తరువాయి)

సిబ్బంది పని చేయనున్నారు. ఇందులో స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులు 112 మంది, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు 112 మంది, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులు 320 మంది, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు 12 మంది, ప్రిసైడింగ్ అధికారులు 2991 మంది, పోలింగ్ సిబ్బంది 3668 మంది నియమించారు. ఈ ఎన్నికలకు 5414 బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధం చేయనున్నారు. ఇందులో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు 1511, సర్పంచ్ ఎన్నికలకు 3903 బ్యాలెట్ బాక్స్‌లను ఏర్పాటు చేయనున్నారు. 11 మందితో నోడల్ ఆఫీసర్లను నియమించారు.

గ్రామాల్లో ఎన్నికల సందడి

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదల కావడం, జిల్లా అధికారులు సైతం రెవెన్యూ డివిజన్ల వారీగా ఎన్నికలను ఖరారు చేయడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంటుంది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు పలు ఆశావహులు సిద్ధమవుతున్నారు. ప్రధాన పార్టీలు తమ శ్రేణులను సిద్ధం చేస్తుండడంతో రాజకీయ సందడి జోరందుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు గెలుపే లక్ష్యంగా గ్రామాల వారీగా బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ ప్రారంభించాయి. అదే విధంగా ఎన్నికల్లో పోటీ చేయలానుకుంటున్న ఆశావహులు ఒక్క సారి అవకాశం ఇవ్వాలంటూ ప్రధాన పార్టీల ముఖ్యనేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

'వరి'దొడుకులు

(5వ పేజీ తరువాయి)

చేస్తున్న వరి పంటకు ముఖ్యంగా సన్నరకం వరి పంటకు ఎండాకు తెగులు సోకి పురుగు ఉధృతి తగ్గకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుకు వరి పంట సాగు చేయడానికి మొలక వేసిన నుంచి పంట చేతికి వచ్చేంత వరకు రైతుకు పెట్టుబడి సుమారు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు అవుతోంది. దానికి తోడు అదనంగా ఈ తెగుళ్ల కారణంగా రైతుపై మరో రూ.10వేల భారం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు అధికంగా పెరిగిపోవడంతో పంట సాగు చేస్తున్న రైతుకు గిట్టుబాటు కావడం లేదని వాపోతున్నారు.

తెగుళ్ల కారణంగా దిగుబడిపై ప్రభావం

జిల్లాలో వరి, మక్క, పసుపు, సోయా, పత్తి, పెసర్లు, కందులు పంటలను రైతులు సాగు చేస్తున్నారు. అత్యధికంగా జిల్లా వ్యాప్తంగా వరి పంట మూడు లక్షల 11వేల 738 ఎకరాల్లో పంటను రైతులు సాగు చేస్తున్నారు. ముఖ్యంగా సన్న రకం వరికి ఎండాకు తెగుళ్లు సోకి దిగుబడి అంతంత మాత్రమే వచ్చే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. వరి పంటకు తెగుళ్లు సోకకుండా ఉంటే 28 క్వింటాళ్ల నుంచి 32 క్వింటాళ్ల వరకు రైతుకు పంట దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం ఎండాకు తెగుళ్ల కారణంగా వరి పంట 18 క్వింటాళ్ల నుంచి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తమకు ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

తెగులుతో అదనంగా భారం

● గడ్డం రాజారెడ్డి, రైతు, సిర్నూర్

పది ఎకరాల సన్న రకాల వరి పంటను సాగు చేస్తున్నా. గత ఏడాది తెగుళ్లు అసలే లేకుండే. ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు గత వర్షాకాలం దిగుబడి వచ్చింది. ప్రస్తుతం 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేటట్లు ఉంది. మూడు నుంచి నాలుగు సార్లు పురుగు మందులను పిచికారీ చేయాల్సి వస్తోంది. అయినా కూడా పురుగు ఉధృతి ఆగడం లేదు. ప్రస్తుతం పొట్ట దశలో వరి ఉంది.

ప్రభుత్వం వరి రైతులను ఆదుకోవాలి

● చిన్నయ్య, రైతు, నికాల్‌పూర్

వరి సాగుకు పెట్టుబడి పెరగడంతో రైతుల నెత్తి మీద అప్పుల భారం తడిసి మోపెడవుతోంది. దీంతో లాభాలు రావడం కష్టమే. నేను పది ఎకరాల కౌలు చేస్తున్నా. సన్న రకం వడ్లను సాగు చేస్తున్నా. ఎండాకు తెగులు అధికంగా ఉంది. పెట్టుబడి కూడా వస్తాయో రావు అన్న పరిస్థితి ఉంది. గత వానాకాలంతో పోలిస్తే ఇప్పుడు ఎకరాకు 10 వేల వరకు అదనపు భారం పడుతుంది. రైతులు పండించిన పంటలకు పెట్టుబడులు పెరిగిపోయి అప్పులు మీద పడుతున్నాయి.

దుర్గాదేవి అవతారంలో అమ్మవారు

బాన్సువాడ టౌన్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ విద్యాజ్ఞాన సరస్వతీ దేవి ఆలయంలో అమ్మవారు మంగళవారం శ్రీ జ్ఞానసరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి భక్తులు ఆలయంలో హోమం, అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. పట్టణంలోని శ్రీరామ మందిరంలో చండీహోమం జరిపించారు.

బీర్కూర్: కామప్ప చౌరస్తాలో మహా చండీయాగం, మహిషాసుర వరిని, అఖండ హారతి, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు సేకరించారు.

మద్నూర్: హౌసింగ్‌బోర్డు కాలనీలో దుర్గామాత వద్ద మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల చేత అర్చకులు వెంకట్ మహరాజ్ ప్రత్యేకంగా పూజలు చేయించారు.

నాగిరెడ్డిపేట: గోపాల్‌పేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బాన్సువాడ రూరల్: ఇబ్రహీంపేట్ గ్రామంలో దుర్గా పరమేశ్వరి అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా, ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చండీ హోమం, సాముహిక కుంకమార్చన, లలిత సహస్రనామ కార్యక్రమాలతో పాటుగా రాత్రి పెద్దఎత్తున భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

భిక్కనూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అమ్మవారిని అందంగా అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని జంగంపల్లిలో అత్తెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటుగా మండలంలోని కాచాపూర్, పెద్ద మల్లారెడ్డి, సిద్దరామేశ్వరనగర్ గ్రామాల్లో దేవి మండపాల నిర్వహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సదాశివనగర్: తిర్మన్‌పల్లి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన దేవి మండపం వద్ద దుర్గామాతా సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అమర్లబండ ముదిరాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాతా మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



మద్నూర్‌లో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

ఎల్లారెడ్డి: అన్నాసాగర్ గ్రామంలో అమ్మవారికి కాళికాదేవి అవతారంతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి దీపారాధన చేశారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నాగిరెడ్డిపేట: గోపాల్‌పేట్ గ్రామంలో మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దుర్గామాత మండపం నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ దుర్గామాతను దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జంగంపల్లిలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం



సదాశివనగర్‌లో..



గోపాల్‌పేట్‌లో..

బీజేపీ జిల్లా కోశాధికారిగా రమేష్‌రెడ్డి

భిక్కనూరు, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ జిల్లా కోశాధికారిగా భిక్కనూరు మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన రెడ్డిగారి రమేష్‌రెడ్డిని నియమించారు ఈ మేరకు మంగళవారం జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకముంచి జిల్లా కోశాధికారిగా నియమించిన జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా జిల్లా కోశాధికారిగా నియామకమైన రమేష్‌రెడ్డిని రామేశ్వర్‌పల్లి బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

వరి సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

గాంధారి, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): వరి పంట సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో రాజలింగం అన్నారు. మంగళవారం మండలంలోని మేడిపల్లి, వెంకటాపూర్ గ్రామాల శివారులో వరి పంటలను ఏఈవోలు కర్ణేశ్వర్, దీక్షిత్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో మోగి పురుగు, మెడ విరుపు, ఎండు తెగులును గమనించడం జరిగిందన్నారు. రైతులు వీటి నివారణకు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



వరి పంటను పరిశీలిస్తున్న ఏఈవోలు



హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

ఇస్లాంపురలో మెగా హెల్త్ క్యాంప్

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): కామారెడ్డిలోని ఇస్లాంపురలో అర్బన్ ప్రైమరీ సెంటర్ ఆధ్వర్యంలో స్వశక్తినారి స్వచ్ఛత పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి, జనరల్ మెడిసిన్, డెంటల్, మానసిక తదితర రోగులకు పరీక్షలు నిర్వహించి అవసర మైన వారికి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి చందనప్రియా, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవీందర్, సూపర్‌వైజర్ శ్యామల పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి శతాబ్ది ఉత్సవాలు

దోమకొండ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో బీబీపేట మండల కేంద్రంలో విజయ దశమి శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇంద్రసేనారెడ్డి, పాపయ్యగారి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ సేవలో సంఘ్ పాత్ర ఎంతో గొప్పదని, ప్రపంచంలో ఎన్నో సంస్థలు, సంఘాలు ఏర్పడాయని, సంఘ్ మాత్రమే దీర్ఘకాలిక ప్రయోజన కోసం పని చేస్తుందని తెలిపారు. భారతీయ కుటుంబ వ్యవస్థ, పండగలు, సంస్కృతి, భాష, వేశదారణలను గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిష్, నవీన్, సంతోష్‌గౌడ్, చంద్రశేఖర్, దోమల స్వామి, భాస్కర్, మనోజ్, హరిప్రసాద్, నరేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

'ఆలయంలో పని చేయడం నా అదృష్టం'

భిక్కనూరు, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): ఎంతో మహిమ కలిగిన సిద్ధరామేశ్వర ఆలయంలో గత 30 సంవత్సరాలుగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆఫీస్ సబార్డినేట్ టీవీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం సత్యనారాయణ పదవీవిరమణ కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధ రామేశ్వరుడి కృపతో ఆలయ అభివృద్ధికి కృషిచేశానని అన్నారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- భద్రకాళీ
ప్రియ 35- లిటిల్ హార్ట్స్
దర్శన్- మిరాయి

బాన్సువాడ

మహేశ్వరి	ఓజీ
వెంకటేశ్వర	కిష్కింధపురి

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.160	రూ.170
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230